**అభినందనలు:-** ఈ ప్రార్థన ద్వారా నీ పాపాలు క్షమించబడ్డాయి. యేసు ద్వారా శాస్వత జీవాన్ని పొందుకున్నావు. యెహాను 15:13 తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు. కానీ ఇదినీకు ప్రారంభము మాత్రమే. ఆత్మీయంగా ఎదగడం ఈ క్రింది మార్గాల ద్వారా ప్రారంభించు...

***1. బైబిలును చదువుట :*** యెహాను సువార్త మొదటి అధ్యాయం నుండి చదవడం ప్రారంభించు. ఒక వేళ నీకు బైబిలు లేకపోతే ప్రార్థించు దేవుడు నీకు ఏదో విధంగా సహాయం చేస్తాడు.

***2. ప్రార్థన:*** ప్రతి రోజు దేవునితో మాట్లాడు, దేవుని వాక్యమును వినుము

***3. సంఘం:*** యేసుక్రీస్తు దైవ మానవుడు అని నమ్మే ఒక సంఘమును గుర్తించి చర్చికి క్రమంగా వెళ్ళుము.

***4. ఇతరులకు చెప్పుము:*** ఈ రోజు నీవు యేసు క్రీస్తును ఎలా పొందుకున్నావో ఇతరులకు చెప్పుము వారు ఏ విధముగా యేసు క్రీస్తును పొందుకోవాలో వారికి వివరించుము.


**Scott Nute Global Ministries**

info@scottnute.org - www.scottnute.org

Houston, Texas, USA




స్థానిక సంఘ సమాచారము:



**CAN I ASK YOU A QUESTION?**

# నేను నిన్ను ఒక ప్రశ్న అడగవచ్చా?

**ఈ రోజు నీవు చనిపోతే, పరలోకం లేదా స్వర్గానికి వెళ్తావు అన్న నమ్మకం నీకు ఉందా?**

**ఈ విధంగా చేస్తే నీవు ఖచ్చితంగా 100% పరలోకానికి లేదా స్వర్గానికి వెళ్తావు.**

**1.దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు:-** మరియు నీవు దేవునితో ఉండాలని, భూలోకంలో మరియు చనిపోయిన తరువాత పరలోకంలో దేవునితో కలసి ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు.  నేను నిన్ను ప్రేమించుచున్నాను. (యెషయా 43:4)



**2. పాపము మనలను దేవుని నుండి వేరు చేస్తుంది:-** అందరు పపము చేసిన వారే అని, పాపము వలన వచ్చు జీతము మరణము అని పరిశుద్ధ బైబిలు గ్రంథము స్పష్టముగా తెలియజేస్తుంది. నీ జీవితాన్ని బట్టి నిన్ను తీర్పుతీర్చడం, నిన్ను నరకాగ్నిలో పడవేయడం దేవునికి ఎంతమాత్రము ఇష్టం లేదు. ఏ భేదమును లేదు:, అందరును పాపము చేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. (రోమా3:23)

**3. యేసుక్రీస్తు** :- సిలువలో మరణించడానికి మరియు మరణమును జయించి తిరిగి లేవడానికి ప్రధాన కారణం మన పాపములు క్షమింపబడటానికి. ఆయన దైవమానవుడు కనుక ఆయనే పాపములను క్షమించేవాడు. పరిశుద్ధ బైబిలు గ్రంధం ఈ విధంగా సెలవిస్తుంది.



(యెహాను14:6) యేసు: నేనే మార్గమును, సత్యమును, జీవమును: నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకురాడు.

**4. తీర్మానము** :- యేసు క్రీస్తును అంగీకరించడం మరియు తిరస్కరించడం అనేది ఖచ్చితంగా మీ వ్యక్తిగత అభిప్రాయం. కానీ  నీవు మరణించినప్పుడు నరకానికి వెళ్తావా? లేదా పరలోకానికి వెళ్తావా? అనేది ఖచ్చితంగా నీవు యేసుక్రీస్తును అంగీకరించావా లేదా తిరస్కరించావా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు యే క్రీస్తు గూర్చి నీ నిర్ణయం ఏమిటి ? (యోహాను 3:18) ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు.

**నీవు మరణించిన తరువాత ఖచ్చితంగా పరలోకానికి వెళ్ళాలంటే ఏం చేయాలి?**



**1.పశ్చాత్తాపము :-** పాపపు మార్గము నుండి తొలగి, పాపమును, పాపపు ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. పాపము మరియు పాపపు ఆలోచనలనుండి తొలగిపోవుటకు దేవుడు నీకు సహాయం చేస్తాడు. ఇలాంటి మార్పు నీ జీవితములో ఒక యు-టర్న్‌గా మారాలి. నీ జీవితం మీద నీ అధికారమును విడిచి, దేవుని అధికారానికి లోబడాలి అపో॥ 3:19:ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చును.



**2.పొందుకొనుట :** మనము చేసిన మంచి పనులు, పుణ్యకార్యాలను బట్టి కాదు కానీ, విశ్వాసము ద్వారా మన హృదయమును తెరచి దేవుని కృపద్వారా మాత్రమే మనము యేసుక్రీస్తును ప్రభువుగా మరియు రక్షకుడిగా పొందుకుంటాము. ఇది ఒక ఉచిత బహుమానము వంటిది. ఎవరైతే యేసుక్రీస్తును పొందుకున్నారో వారు ఆయన పిల్లలు అనబడటానికి అర్హత సాధిస్తారు. యెహాను 1:12: తనను ఎందరు అంగీకరించిరో వారి అందరికీ, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమును అనుగ్రహించును.

**3.వెంబడించుట :** మీ పశ్చాత్తాపమును బట్టి యేసుక్రీస్తును పొందుకున్న నిమిత్తము నీవు క్రీస్తును వెంబడించాలి. యేసుక్రీస్తును వెంబడించుట అనగా మన ప్రవర్తన, జీవన విధానమును మార్చుకోవడమే. మత్తయి 4:19 : ఆయన నా వెంబడి రండీ నేను మిమ్మును, మనుష్యులను పట్టు జాలరులుగా చేతునని వారితో చెప్పెను.

**ఒక వేళ నీవు పశ్చాత్తాప పడి యేసుని పొందుకొని ఆయనను వెండిస్తే నీవు మరణించినప్పుడు ఖచ్చితంగా పరలోకానికి లేదా స్వర్గానికి వెళ్తావు. ఈ విధంగా ప్రార్థన నీవు చేయగలిగితే నీవు యేసుక్రీస్తును పొందుకుంటావు. పరలోకమందున్న మా తండ్రి, సిలువలో మరణించి పునరుత్తానుడైన యేసు నేను నీ దగ్గరికి వస్తున్నాను. నేను పాపిని . నేను పశ్చాత్తాప పడి నా పాపిష్టి జీవితమును విడిచి పెడుతున్నాను. విశ్వాసము ద్వారా మరియు దేవుని కృప ద్వారా యేసు క్రీస్తును నా ప్రభువుగా సొంత రక్షకునిగా అంగీకరిస్తున్నాను. నా హృదయంలోకి రండీ యేసయ్య....నేను నిన్ను ప్రేమించడానికి వెంబడించడానికి సేవించడానికి తీర్మానం చేసుకున్నాను. యేసు నామములో -ఆమెన్**